TIMES OF VARTHA (23-07-24)g_times of varha main (13-2).qxd 7/23/2024 6:09 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 23 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 365 | పేజీలు 08 | వెల : 6/-


## మూసీ పరిరక్షణకు రూ.10వేల కోట్లు కావాలి

- జల్ జీవన్ మిషన్ నిధులు కేటాయించాలి
- ఓఎంసీలకు గ్యాస్ సబ్సిడీ ముందుగానే చెల్లించండి
- పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి
- కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్దీప్ సింగ్ పూరీ, జోషికి సీఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడా లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ఆయన సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని

మిగతా 8లో..

## అప్రజాస్వామికంగా.. గొంతునొక్కే యత్నం

- పార్లమెంట్ ఉన్నది పార్టీల కోసం కాదు.. దేశం కోసం రాజకీయాలకు వేదిక కాదు
- 2029 ఎన్నికల్లో మనం మరోసారి తలపడదాం
- అప్పటి వరకు ప్రజా సమస్యలపై దృష్టిపెడదాం
- బడ్జెట్ సమావేశాలకు ముందు మీడియాతో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సాక్షిగా విపక్షాలు అప్రజాస్వామికంగా తన గొంతు నొక్కేయాలని ప్రయత్నించాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. గత సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి మోదీ ధన్యవాదాలు చెబుతుండగా.. విపక్షాలు ఆందోళన చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. "రాజకీయాలకు పార్లమెంట్ వేదిక కాదు. పార్లమెంట్ అనేది పార్టీల కోసం కాదు. దేశ ప్రజల కోసం. ఎన్నికల్లో పోరాడాం. ఎన్నికలు అయిపోయాయి. మళ్లీ 2029 ఎన్నికల్లో పోరాడుదాం. అప్పటి వరకు పార్లమెంట్‌లో మహిళలు, యువత, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిద్దాం" అని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన పార్లమెంట్ సమావేశాలకు ముందు విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్ రాబోయే ఐదేళ్లకు మార్గదర్శకంగా ఉంటుందని, విపక్షాలు కూడా 2047లోగా సాధించాలని సంకల్పించిన 'వికసిత్ భారత్' కోసం కృషి చేయాలని కోరారు.

## 'నీట్' పై దద్దరిల్లిన పార్లమెంట్


- లోపభూయిష్టంగా పరీక్షల వ్యవస్థ
- విద్యార్థుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకోలేకపోతోంది : రాహుల్ గాంధీ
- సుపరిపాలనకు ఈ బడ్జెట్ కీలకం
- ప్రతిపక్షం సభను సాగనివ్వట్లేదు : ప్రధాని మోడీ
- తొలిరోజే వాడీవేడిగా సభ



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజే నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్ దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ నీట్ పేపర్ లీక్‌తో పాటు యూజీసీ నెట్, సీయూ నెట్ వంటి అనేక పరీక్షల అవకతవకలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇవ్వగా సంతృప్తి చెందని ప్రతిపక్షాలు నినాదాలతో హోరెత్తించాయి. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ నీట్ 2024 ప్రశ్నాపత్రాల లీకేజీ మన విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల్లో తీవ్ర సమస్యని, నీట్ ఒక్కటే కాక అన్ని కీలక పరీక్షల్లో ఇదే తంతు జరుగుతోందని విమర్శించారు. పరీక్షా విధానంలో తప్పులు జరిగాయని అన్నారు. విద్యాశాఖ మంత్రి సమస్యను అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పనితీరు సమీక్షించుకోవడం మాని విమర్శిస్తే నిందిస్తున్నారని అన్నారు. దేశంలోని విద్యార్థులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మన పరీక్షల వ్యవస్థ లోపభూయిష్టంగా తయారైందనే ఆందోళన దేశవ్యాప్తంగా నెలకొందని అన్నారు. విద్యా వ్యవస్థ అంతా మోసపూరితమని లక్షలాది విద్యార్థులు భావిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నులు డబ్బు చెల్లించి దేశ పరీక్షల వ్యవస్థను కొనుగోలు చేయవచ్చని విద్యార్థులు నమ్ముతున్నారని చెప్పారు. విద్యార్థుల్లో నెలకొన్న భావనే విపక్షం కూడా కలిగి ఉందని రాహుల్ వివరించారు. ఈ వ్యవహారంపై రోజంతా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ఈ అంశంపై తమకు పూర్తి అవగాహన ఉందని, అనవసరంగా లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, తనకు సభలో రాహుల్ సర్టిఫికెట్ అవసరం లేదని, ప్రజలు తమపై విశ్వాసంతో అధికారం అప్పగించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రకటన దురదృష్టకరమని తెలిపారు. రిమోట్‌గా ప్రభుత్వాన్ని నడిపే వారు ప్రకటనలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వ్యవస్థను మెరుగుపరచడానికి సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు. తన పర్యవేక్షణలో ఎక్కడా ప్రశ్నాపత్రాలు లీక్ కాలేదని తెలిపారు. గత ఏడేండ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవని, ఎ న్టీఏ ఇప్పటి వరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. ఎస్పీ అధినేత అఖిలేశ్‌యాదవ్ మాట్లాడుతూ పేపర్ లీకేజీల విషయంలో ఈ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కొన్ని సెంటర్లలో 2 వేల మందికిపైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ ఏడేండ్లలో 70 సార్లు పేపర్ లీకైందని, నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ "విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి ఉండాల్సింది. ఆయన సుప్రీంకోర్టు, ప్రధాని మోడీ గురించి మాట్లాడారు.

## ఉగ్ర గోదావరి

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ.. 50.6 అడుగులకు నీరు
- ప్రాణహిత ఉధృతి.. ముంపులో గ్రామాలు.. మేడిగడ్డకు 9.5 లక్షల క్యూసెక్కులు
- జూరాల సహా తుంగభద్ర నుంచీ శ్రీశైలానికి 2 లక్షల క్యూసెక్కుల వరద!
- మరో 3 రోజులూ వర్షాలు.. కలెక్టర్లూ అప్రమత్తం.. సమీక్షలో సీఎస్ ఆదేశం
- ఏపీలోని రాజమహేంద్రవరం వద్ద సముద్రాన్ని తలపిస్తున్న గోదావరి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద నది ప్రవాహం 50.6 అడుగులకు చేరడంతో సోమవారం రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మేడిగడ్డ వద్ద ఏకంగా 9 మీటర్ల ఎత్తున ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు కృష్ణా బేసిన్‌లోని శ్రీశైలానికి భారీ వరద వస్తోంది. జూరాలతోపాటు తుంగభద్ర నుంచీ నీటిని విడుదల చేయడంతో సుమారుగా 2లక్షల క్యూసెక్కుల ప్రవాహం శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. రాష్ట్రంలో వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టినా.. పలు వాగులు, వంకలు ఇంకా ఉప్పొంగి ప్రవహిస్తూనే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో కల్వర్టులు, రోడ్లు కొట్టుకుపోగా.. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మరోవైపు.. వచ్చే మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో.. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. భద్రాచలం వద్ద నాలుగు రోజులుగా క్రమంగా పెరుగుతూ వచ్చిన ప్రవాహం.. సోమవారం అర్ధరాత్రి వరకు 50.6 అడుగులకు చేరింది. ఎగువ నుంచి భారీగా వరద కొనసాగుతుండడంతో మంగళవారం తుది ప్రమాద హెచ్చరిక (53 అడుగులు) దాటే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరం ఉధృతితో దేవస్థానానికి సంబంధించిన స్నానఘట్టాల వద్ద ఉన్న కల్యాణ కట్ట కింది భాగం పూర్తిగా మునిగిపోయింది. ముంపు బారిన పడే అవకాశం ఉందన్న అంచనాతో 111 గ్రామాల ప్రజలను అధికార యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తం చేసింది. తుది ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే.. దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని పలు గ్రామాల్లోకి నీరు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా, భద్రాచలం వద్ద కరకట్టను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. అనంతరం భద్రాచలం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి, గతంలో తలెత్తిన లోపాలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. సోమవారం ఉదయం నుంచి క్రమంగా పెరుగుతూ వచ్చిన వరద సాయంత్రానికి 9.36 లక్షల క్యూసెక్కులకు చేరింది. బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద 9 మీటర్ల ఎత్తులో ప్రవాహం కొనసాగుతోంది. ములుగు జిల్లాలోని సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద 10,15,170 క్యూసెక్కుల వరద నమోదైంది.

### ఆల్మట్టి, నారాయణపూర్‌కు భారీగా వరద

కృష్ణా బేసిన్‌లో ఎగువ నుంచి భారీ వరద వస్తుండడంతో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు పూర్తిగా నిండిపోయాయి. జూరాల ప్రాజెక్టుకు 1,69,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు అవుతుండగా... 37 గేట్లను ఎత్తి 1,45,410, జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,307 క్యూసెక్కులు కలిపి మొత్తం 1,74,717 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మరోవైపు తుంగభద్రకు 1.02 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు అవుతుండగా.. మూడు గేట్లు ఎత్తి 16వేల క్యూసెక్కులను వదులుతున్నారు. రెండూ కలిపి శ్రీశైలం జలాశయానికి 1.90లక్షల క్యూసెక్కులపైగా వరద వస్తోంది.

### పంటలకు నష్టం..

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో సోమవారం మోస్తరు వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లాలో 9.7, భద్రాద్రి జిల్లాలోని పినపాక, దుమ్ముగూడెంలో 9.2, కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్‌లో 7.14, పెద్దపల్లి జిల్లాలోని ముత్తారంలో 7, నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారంలో 4.9, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 4.34, సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో 3.4 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది.

## త్వరలోనే రెండో విడత రుణమాఫీ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

రెండో విడత పంట రుణమాఫీని సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రూ.లక్ష లోపు రుణాలకు మొదటి విడతగా 11.50 లక్షల కుటుంబాలకు రూ.6,098. 94 కోట్లు విడుదల చేశా మన్నారు. వీటిలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి అందిన సమాచారం మేరకు 11.32 లక్షల కుటుంబాలకు రూ.6,014 కోట్లు జమ అయ్యా యనీ, కొన్ని సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన రూ. 84.94 కోట్లు రైతుల అకౌంట్లలో జమ కాలేదని వివరించారు. ఆయా రైతుల ఖాతాల్లో పేర్కొన్న సాంకేతిక సమస్యలను సరిచేసి, ఆర్‌బీఐ నుంచి నిధులు వెనక్కి రాగానే తిరిగి ఆయా ఖాతా లకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాణిజ్య బ్యాంకులకు అనుసం ధాన మైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సీడెడ్ సంఘాలు) కు సంబంధించి మిగిలిన కొన్ని రుణ ఖాతాల (15,781) తనిఖీ సోమ వారంతో పూర్తవుతుందని ఆయన తెలిపారు. వెంటనే ఆయా ఖాతాలకు కూడా రుణ మాఫీ నిధులు విడుదల చేస్తామని తుమ్మల ఒక ప్రకటనలో తెలిపారు.

### ఆనందపరిచేలా స్వర్ణలత భవిష్యవాణి..

## వైభవంగా 'రంగం' ఘట్టం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో రంగం కార్యక్రమంలో ఘనంగా జరిగింది. బోనాలు పండుగ తరువాతి రోజు జరిగే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. అమ్మవారి ఎదురుగా పచ్చి కుండపై నిలుచుని స్వర్ణలత భవిష్యవాణి పలికారు. అమ్మవారి ప్రతిరూపంలో మాతంగి స్వర్ణలత ఏ ఏ అంశాలు వ్యక్తపరుస్తుందనే ఆసక్తితో ఎదురు చూస్తున్న భక్తజనానికి అమ్మవారికి పలుకులు ఆనందాన్ని ఇచ్చాయి. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని అమ్మవారు అభయమి చ్చారు. అందరినీ సంతోషంగా ఆనందంగా ఉండేలా చూసుకుంటానని తెలిపారు. వర్షంలో అమ్మవారికి పూజారులు తెలుపగా.. ఆ మాత్రం కష్టపడాలని... లేకపోతే సోమరిపోతులు అవుతారని అమ్మవారు పలికారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

### కాంగ్రెస్ యువజన నేత మహంత్ అర్జున్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ సోమవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి అన్ లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గతంలో ఎన్ఎస్యుఐ జిల్లా, రాష్ట్ర కార్యదర్శిగా, ఖమ్మం జిల్లా ఇంచార్ గా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించానని,ప్రస్తుతం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలిపారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఎన్ఎస్యూఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి, జిల్లాలోని యువజన కాంగ్రెస్ శ్రేణులు అన్ లైన్ ద్వారా జరిగే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు.

## స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వికలాంగులు ఉన్నత ఉద్యోగాలకు పనికిరారని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై దివ్యాంగుల చట్ట ప్రకారం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్) జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని డిసిపి కార్యాలయంలో విహెచ్పిఎస్ ఆద్వర్యంలో జిల్లా డిసిపి ఏ భాస్కర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, స్మిత సబర్వాల్ బాధ్యత గల ఐఏఎస్ అధికారిని అయ్యి ఉండి, వికలాంగుల ఉన్నత ఉద్యోగాలు పనికిరారంటూ వాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఆమె తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ నాయకులు ఇందూరి రమేష్, రామ్ శ్రీనివాస్, ధరావత్ రాందాసు, దురుశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్య దర్శి కొండు బానేష్ సోమవారం ప్రకటనలో సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరద నీటిలో, వర్షంలో ఎక్కువగా తడిస్తే, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరాల బారిన పడతారని, అవే సీజనల్ జ్వరాలకు దారితీస్తాయని తెలిపారు.వర్షాలు ఎక్కువగా కురుస్తున్న తరుణంలో ఇంటి ఆవరణంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు, ఈగలు పెరిగి,వాటి ద్వారా మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ జ్వరాల బారిన పెడతామన్నారు. వర్షాకాల సమయంలో నీరు ఎక్కువగా కలుషిత మవుతాయని, కాచి, చల్లార్చి, వడగట్టిన నీటినే సేవించాలని,మాస్కులు ధరించడం వలన కరోన తోపాటు సీజనల్ జ్వరాలు రాకుండా రక్షణ పొందవచ్చునని సూచించారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు ఏమాత్రం కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.విద్యుత్ తీగలను, స్తంభాలను అనాలోచితంగా తాకకూడదని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## పారదర్శకత లేని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా: నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఒక హెల్త్ సూపర్వైజర్ 31 సంవత్సరాలుగా ఎటువంటి బదిలీ లేకుండా పని చేస్తున్నారు. అలాగే ఇద్దరు ఏఎన్ఎంలు కూడా 11 నుండి 15 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రముల నందు విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులను సాధారణ బదిలీపై పంపించాలని నిర్ణయించడం జరిగింది. కానీ ఇక్కడ దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు మాత్రం మరల బదిలీపై వారు ఇంత కాలంగా పనిచేస్తున్న స్థలానికే రావడం ఇక్కడ విశేషం ఈ మాత్రం దానికే ప్రభుత్వం ఇంత హడావిడి చేసిందా అని సామాన్య ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి దీర్ఘకాలంగా పనిచేస్తున్న వారిని ఇతర ప్రదేశాలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గణిత అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో గంటల ప్రతిపాదికన (హవర్లీ బేసిస్) పద్దతిలో గణిత శాస్త్రం బోధించుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో గణిత శాస్త్రం బోధించుటకు ఆసక్తి కలవారు జులై 25 లోపు తమ బయోడేటా, ధృవపత్రాల జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గణిత అధ్యాపక పోస్టుకు కనీసం 50 శాతం మార్కులతో పీజీ గణితం, బిఈడి చేసిన వారు అర్హులని తెలిపారు. బోధన అనుభవం కలగారికి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికైన అధ్యాపకునికి నెలకు వేతనం గరిష్టంగా 18200 రూపాయలు ఉంటుందన్నారు.

# రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి

### సి పి యం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె




కోదాడ మోతె రైతు రుణ మాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని సి పిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అన్నారు సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తలు సమావేశం లో ఆయన మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో .పహణీ లపై రుణాలు తీసుకుని రైతులకు వర్తింపజేయాలనీ 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలనీ ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని కోరారు కేంద్ర రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. ,2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, సోమ గాని మల్లయ్య, గుగులోతు కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా, నాయకులుకోడి లింగయ్య, ఎర్రబోయిన మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ డీఓ ఆఫీస్ ముందు పోడు రైతుల ఆందోళన...

### పోడు రైతుల సమస్యలపై శాసనసభలో చర్చించాలి...

### పోడు భూముల సాధన కమిటీ డిమాండ్...



టైన్స్ ఆఫ్ వార్త-బోధన్

చందూర్ మండలంలోని గ్రామాల్లో గిరిజనేతర నిరుపేద రైతులు గత 30 సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నారని, అర్హులైన నిరుపేద పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతూ పోడు భూముల సాధన కమిటీ నాయకులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్ డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్ డీఓ అంబదాస్ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోడు భూముల సాధన కమిటీ కన్వీనర్ నన్నేసాబ్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పట్టాలిచ్చి, గిరిజనేతరులకు మొండి చేయి చూపిందని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పోడు రైతుల సమస్యలపై గళమెత్తాలని కోరారు. ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇవ్వకపోతే పోడు రైతుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు సాయిబాబా, వెంకన్న,హన్మండ్లు, సాయిలు, శ్రీను, సాయి, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## శిశువు మృత దేహంతో ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత శిశువు మృతికి కారణం అయింది. ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను నిరసిస్తూ భాధితుల సన్నిహితులు బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బోధన్ పట్టణంలోని అచన్ పల్లి ప్రాంతానికి చెందిన గర్భిణీ మహిళ ప్రసవం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆసుపత్రిలో చేర్పించుకున్న సిబ్బంది కొన్ని గంటల అనంతరం వైద్యులు లేరని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లాలంటూ సిఫార్సు చేశారు. అప్పటికే యువతికి పురిటి నొప్పులు మొదలయ్యాయి. వెంటనే జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించాలని లేని పక్షంలో తల్లి ప్రాణానికే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని సిబ్బంది యువతి బంధువులపై వత్తిడి తీసుకు వచ్చారు. జిల్లా కేంద్రం వెళ్లే సమయంలో ఇబ్బంది కలుగుతుందనే భయంతో విధి లేని పరిస్థితిలో యువతి బందువులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి మృతి చెందిన శిశువును తీశారు. శిశువు మృతి చెందడంతో ఒక్క సారిగా యువతి బందువులలో ఆగ్రహం వ్యక్తం అయింది. శిశువు మృత దేహాన్ని తీసుకుని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక పోవడం వల్ల తమ శిశువు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువు మృతికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కిన ఆశ వర్కర్లు




### కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పితే పోరాటంతప్పదు

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరిక

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆశా వర్కర్లు కదం తొక్కారు. ఆశ వర్కర్ల సమస్యల పైన ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు ఆశ వర్కర్ల పోరాటాలకు సంఘీభావం తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు డిమాండ్ చేశారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆశా వర్కర్లు కదం తొక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/- లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా (ది. 09-10-2023న) హైదరాబాద్ లోని కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహిస్తామన్నారు. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారనీ తెలిపారు. ఈ కమిటీ ఆశాల డిమాండ్స్ అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటుందని, యూనియన్ ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు కూడా జరుపుతామని, అన్ని అంశాలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల సమస్యలపైన నివేదికను అందజేస్తామని తెలియజేశారు. వీటితోపాటు పెండింగ్ పిఆర్సి ఎరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీనిచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందనీ, 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు జరిగిన ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. పై అంశాల్లో ఒక్క సమ్మెకాలం వేతనాలు మాత్రమే ప్రభుత్వం చెల్లించిందనీ, ఇతర సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదనీ, ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఇప్పటివరకు అనేకసార్లు ఆరోగ్య శాఖ జిల్లా అధికారులకు అనేక విజ్ఞప్తులు తెలియజేశామనీ తెలిపారు. జిల్లావ్యాప్తంగా అనేక ఆందోళనా, పోరాటాలు నిర్వహించామన్నారు. అయినా మా సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదనీ అసహనం వ్యక్తం చేశారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా ఆశా వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారనీ, కావున పై అంశాలను పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. పై సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, యూనియన్ జిల్లా జిల్లా కార్యదర్శి విజయ, జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, రేణుక, రమా, బాలమణి, లలితా, శోభ, సిహెచ్ నర్సా, సాహేరా, వహీదా, రేవతి, భూలక్ష్మి, సౌజన్య, సలీమా, రాధా తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-07-2024


# బీడీ కార్మికులకుల సమస్యలు పరిష్కరించాలి..




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి బీడీ కార్మికులకు చేసిన హామీ ప్రకారం 4016 రూపాయలు జీవన భృతిని ఇవ్వాలని ఇఫ్టూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో పట్టణంలోని మహాలక్ష్మి మందిరం నుండి శర్బత్ కెనాల్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా రైల్వే గేటు, మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ కు వినతి పత్రంతో పాటు బీడీ కార్మికుల వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టీయూ) జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా బీడీ కార్మికులందరికీ జీవనభృతిని ఇస్తానని చెప్పి, కటాఫ్ డేటును తొలగించకుండా 2014 ఫిబ్రవరి 28 తరువాత పిఎఫ్ నంబర్లు కలిగిన వారికి ఇవ్వకుండా మోసం చేసిందని అందుకే టిఆర్ఎస్ పార్టీని మొన్నటి ఎన్నికల్లో ఓడించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు గెలిపించాలని, రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో బీడీ కార్మికులకు ఇస్తున్న జీవనభృతిని 2016 నుండి 4016 రూపాయలకు పెంచి కటాఫ్ డేటును తొలగించి అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఇస్తానని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. 200 రోజులు గడిచిన బీడీ కార్మికులకు చేసిన వాగ్దానాన్ని అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. బీడీ కారా□నాలు కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా సరిగా నడవడం లేదని దానితో కార్మికులకు సరిపడా పని లేక వారి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులతో పాటు బీడీ ప్యాకర్స్, నౌకర్ స్టాప్, నెలసరి ఉద్యోగులు, గంపావాలా, చాటన్ వాల, బట్టీ, కమిషన్ దారులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ 4016రూపాయలు జీవనభృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షులు పడాల శంకర్, కార్యదర్శి సుల్తాన్ సాయిలు, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) పట్టణ అధ్యక్షురాలు నాగమణి, ఐఎఫ్ టీయూ నాయకులు డి.పోశెట్టి, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గంగా మణి, శోభ, బుజ్జి, అనిత, కళావతి, తులసి, పద్మ , గోదావరి, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత కార్మికులను ఆదుకోండి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేత



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పట్ల ప్రస్తుతం చేనేత కార్మికులు తయారుచేసిన చీరలు అమ్ముడు పోవడం లేదని చేనేత కార్మికులకు రావలసిన పథకాల గురించి త్రిపుడు స్కీం చేనేత మిత్ర చేనేత బీమా కార్మికుల ఆర్థిక ఇబ్బందుల గురించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పద్మశాలి చేనేత కార్మికులు వినతిపత్రం అందించారు.ఈ విషయాలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య పద్మశాలి యువజన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత ,సింగం కృష్ణ,గుర్రం సత్యనారాయణ,గంజి అంజయ్య,దోర్నాల కృష్ణ బాబు,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్, చేనేత సహకార సంఘం ఇన్చార్జి కుర్రం సత్యనారాయణ పద్మశాలి చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో కల ఆల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో సోమవారం బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, దుర్గ మాతకు పూజా కార్యక్రమం నిర్వహించి, బంగారు బోనం ఎత్తి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రము సంస్కృతికి నిలయమని, బోనాలు అమ్మవారి రూపంగా భావిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారు సకల సంతోషాలు కలిగించాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ అనేక పోరాటాలు చేసి రచనలు రచించారని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఈనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహానీయుడని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఓబిసి నసురుల్లబాద్ మండల శాఖ ఆధ్వర్యంలోని రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లబాద్ మండలం భారతీయ జనతా పార్టీ ఓ బి సి మండల శాఖ వారి ఆధ్వర్యంలో నసురుల్లబాద్ మండల తహసిల్దార్ కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి హనుమాండ్లు మాట్లాడుతూ..ఏడు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి బీసీ డిక్లరేషన్ చెయ్యకుండా కాలయాపన చేస్తున్నాదాని అన్నారు. గొల్ల కర్మలకు అధికారం వచ్చిన తర్వాత100 రోజులలోనే రెండవ దశ గొర్ల పంపిణీ చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమంది. ఎంబీసీ కులాలకు ప్రభుత్వ మంత్రిత్వశాఖ ఏర్పాటు ఏమైంది,, బీసీ కులాలకు సమగ్ర అభివృద్ధి ఏమైంది.. గంగ పుత్రులకు చేపపిల్లల పంపిణీ ఏమైంది.. ముదిరాజ్.. గంగపుత్ర, గౌడ్స్,మున్నూరుకాపు,పద్మశాలి, రజక కులాలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనవి,అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ జీ శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాండ్లు యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు సున్నం సాయిలు ముదిరాజ్,ఓబీసి జిల్లా నాయకులు వడ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి మేకల రామన్నా యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షులు అక్కం లక్షన్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు టీ.శేఖర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, భూత్ అధ్యక్షులు కంది పెద్ద మల్లేష్, మనూరి సాయిలు,టేకుర్లా పవన్, బత్తిని రాజు, ఉల్లేంగా గోపి, కొప్పుల సాయి, తదితరులు, పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఆహారం పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పల్ల కార్తీక పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మాతాశిశు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని నిరుపేదలకు సోమవారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ,పెళ్లి రోజులు,పుట్టినరోజులు ఉన్నప్పుడు తమ సొసైటీని సంప్రదించి నట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతో మంది ఆకలితో అలమటించిపోతున్నారని, వారందరికీ అందరం కలిసి ఆహారం పెట్టి, దేశంలో ఒక్క ఆకలి చావు లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పల్ల కార్తీక కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు, సభ్యులు దాడి రాజు, ఎండి జావిద్ పాషా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:





ఢిల్లీలోని తెలంగాణ ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ మాజీ డిసిసిబి చైర్మన్, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి.కవి, యోధుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహన్ రెడ్డి, అంజనీ కుమార్ యాదవ్ లతో కలిసి దాశరథి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన పోచారం భాస్కర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## డీఈవో ను సన్మానించిన టిజి పేట సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వీ. దుర్గాప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ను అసోసియేషన్ పక్షాన అభినందనలు తెలిపి సన్మానించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఎస్జిఎఫ్ విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సజ్జన్ బదిలీపై జగిత్యాల్ జిల్లాకు వెళ్లిన సందర్భంగా ఆయనను సైతం ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బద్దం గోపిరెడ్డి, కోశాధికారి కస్తూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు పావని, రాజకుమార్, నిర్వహణ కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణికి 91 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

### ఆరు నెలల జైలు శిక్ష,3000 రూపాయల జరినామ విధించిన కోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో సెషన్ కోర్టు జడ్జి రోజా రమణి, క్రైమ్ నెంబర్ 21/2018 యు / ఎస్ 448, 323,504,506 ఐపిసి మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నేరస్తుడగు కొండ మధు తండ్రి బిక్షపతి,విలేజ్ తిరుమలగిరి కి ఆరు నెలలు జైలు శిక్ష మరియు 3000 రూపాయల జరిమానా విధిస్తూ శిక్ష ఖరారు చేయనైనది ఇట్టి కేసులో పిపి దర్శనం నరసింహ,ఇన్విస్టిగేషన్ అధికారి ఎం నాగేశ్వరరావు అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పి జి రవి , నాగారం సిఐ రఘువీర్ రెడ్డి ,తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్, కోర్టు లైజన్ ఆఫీసర్ పి సైదులు , కోర్టు డ్యూటీ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,భాస్కర్,ను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బోర్లం క్యాంప్ గ్రామంలో ఆరోగ్య శిబిరం..




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్లో సోమవార సీజనల్ వ్యాధులు వ్యాపించడం వలన మెడికల్క్యాంపుగ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడంతో జ్వరం, కీళ్ల నొప్పులతో, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు రక్త పరీక్షలు చేసి, డిస్టిక్ పంపించడం జరిగింది. అట్లాగే సర్వే చేయిస్తూ పైరత్నం స్ప్రే హౌస్ టు హౌస్ స్ప్రే చేయించడం జరిగినది. మురికి కాలువల్లో తిమోపస్ స్ప్రేలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ మౌనిక, వారితో డిస్టిక్ ఆఫీసర్లు అందరితోపాటు హనుమాజీపేట పి హెచ్ సి ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు, పాల్గొనడం జరిగినది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
23-07-2024



## క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు.సోమవారం స్థానిక జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు 11మంది మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ కార్మికుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏరియాలో ఇప్పటివరకు 1862 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు.విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని సూచించారు. కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా డివైపిఎం సత్య బోస్,పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కుల పంపిణీ చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.ోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో 44 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యా లయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 44 మందికి, రూ.11,94000 రూపాయలు విడతగా చెక్కులు వచ్చా యన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత ప్రభుత్వం నుంచి ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తామని,అలాగే లబ్దిదారులకు అప్లై చేసుకున్న మొత్తంలో 50% విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి న్యాలం రాజు,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్ ప్రవళిక,నాయకులు పాల్గొన్నారు

## నామకరణ మహెూత్సవ శుభాకార్యంకు హాజరైన బోర్లం గ్రామ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం భరంగ్ ఎడిగి గ్రామంలో సోమవారం జరిగిన బాన్స్ వాడ మండల నాయకులు మన్నె చిన్న సాయిలు బావమరిది గంగాధర్ సురేఖ కుమారుడు దివ్యంశ్ నామకరణం మహెూత్సవం శుభాకార్యం లో పాల్గొనీ ఆశీస్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన బోర్లం గ్రామ నాయకులు.ఈ కార్యక్రమం లో బోర్లం గ్రామ రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వం రెడ్డి,బోర్లం కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపన్ పల్లి సాయిలు, కమటాల విద్యాసాగర్ రెడ్డి,టి.రాజేశ్వర్ గౌడ్,సయ్యద్ జలీల్,మన్నె రమేష్,డాక్టర్ సాయిలు, మన్నె భూషణ్, తదితరులు, పాల్గొన్నారు.

## సుందరీకరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని 17 వ వార్డులో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ సుందరీకరణ పనులను మున్సిపల్ చైర్మన్ గంగాధర్ సోమవారం పరిశీలించారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ విగ్రహం వద్ద రైలింగ్‌తో పాటు,విగ్రహం చుట్టూ గ్రానైట్ వేయించటం జరుగు తుందని అన్నారు.పట్టణంలో ప్రజల సౌకర్యం కోసం సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రఫిక్,ఎజాజ్ అహ్మద్, నార్ల రవీందర్ గుప్త,నార్ల ఉదయ్ కుమార్ గుప్తా,కటికే రమేష్.పుందరీచారి,పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన

### తుర్క కాశా కార్మికుల సమస్యల పట్ల



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఈ నెల 24 వ తేదీ నుండి జరగపోయే శాసనసభ సమావేశాల్లో తుర్క కాశా కార్మికులకు 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నెలకు 4000 నాలుగు వేల రూపాయల పించన్ మంజూరు చేయాలని అదేవిధంగా కార్మికులను వృత్తి రీత్యా ఆర్థిక పరంగా ప్రభుత్వం ఆదుకోవాలని శాసన సభలో కార్మికుల సమస్యల ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళాలి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాద్ లో వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ వినతి పత్రం ఇచ్చారు.ఈ వినతి పత్రంపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,షేక్ కరీం,సయ్యద్ జానీ,సలీం,అబ్దుల్,మునీర్,అహ్మద్ పాషా, మధార్,మహ్మద్ జానీ,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,గడ్డం మల్లయ్య,ఎర్ర లక్ష్మయ్య,మంచాల ఏసు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ న్యాయవాదులు

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగత సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సేషన్స్ కోర్టు తాత్కాలిక గవర్నమెంట్ ఫీడర్ గా నియమితులైన న్యాయవాది వెంకటరమణ గౌడ్, నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ తాత్కాలిక అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా నియమితులైన పి. రాజు సోమవారం రోజు జిల్లా కోర్టు లోని తమ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ పుష్పగుచ్ఛ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బాధ్యతలు ప్రభుత్వ ప్రజా పక్షన నిర్వహించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవీ బాధ్యతలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, డాన్పల్ సురేష్, సీనియర్ న్యాయవాదులు ఎం. గోవర్ధన్, జి. వి. కృపాకర్ రెడ్డి, రాజలింగం, రాజారెడ్డి,



రాజ్కుమార్ సుబేదార్, మానిక్ రాజ్, అశ నారాయణ, పులి జైపాల్, సతీష్, ఉదయ్, కేశ్వరావ్, నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతు బీమాలో 2024-25 సంవత్సరానికి గాను నూతన రైతులు నమోదు చేసుకోవడంతో పాటు ఇదివరకే నమోదైన రైతులు ఏమైనా మార్పులు ఉంటే సరి చేసుకొని రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతు బీమా లో ఇదివరకే నమోదైన రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయం, రైతు వేదిక వద్దకు వచ్చి, తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆగస్టు 14, 1965 నుండి ఆగస్టు 14, 2006 వరకు జన్మించి, కొత్తగా పట్టేదారు పాస్ పుస్తకం పొందిన రైతులు, మండలం లోని సింద్రోన్ పల్లెలోనే రైతు వేదిక వద్దకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. నూతనంగా రైతు బీమా లో నమోదు చేసుకొనే రైతులు రైతు వేదిక వద్దకు వచ్చి తమ పట్టాదార్ పాస్ పుస్తకం లేదా మండల తహశీల్దార్ చే డిజిటల్ సైన్డ్ కాపీ తో పాటు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లత, సంబంధిత దరఖాస్తు ఫారంతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. నూతనంగా దరఖాస్తు చేసుకునే వారికి ఆగస్టు 5, 2024 చివరి తేదీ అని తెలిపారు. అదే విధంగా రైతు బీమా లో ఉన్న తప్పులు సరి చేసుకోవడానికి సరైన ఆధారాలు తీసుకొని రాగలరని, వీరికి జూలై 30, 2014 వరకు చివరి తేదీ అని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సిర్పూర్ పాఠశాలలో ఘనంగా దాశరథి జయంతి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సిర్పూర్ లో సోమవారం దాశరథి కృష్ణమాచార్యులు 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామల అధ్యక్షతన జరిగిన దాశరథి జయంతి సభలో మహాకవి దాశరథి జీవితం కవిత్వం అనే అంశం మీద పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖకవి డాక్టర్ కాసర్ల నరేశ్ రావు ప్రసంగించారు. నాటి తరానికి ఉద్యమస్ఫూర్తిగా, నేటితరానికి కవితాస్ఫూర్తిగా నిలబడిన వారు దాశరథి అనీ, ప్రధాన మన నిజామాబాద్ ఖిల్లా జైలులో వారిని బంధించిన కాలాన్ని, వారు బొగ్గుతో రాసిన అగ్నిధార కావ్యంలోని పద్యాలను, నా తెలంగాణ కోటిరత్నాల వీణ అని నినదించిన దాశరథి ధైర్యాన్ని పిల్లలకు కళ్ళకుకట్టినట్లు వివరించారు. పదవ తరగతి పిల్లలకు వీరతెలంగాణ పాఠంలోని పద్యాలను ఉదాహరణగా వివరించారు. ఈ సభలో దాశరథి చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి ఉపాధ్యాయులు నివాళ్ళు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యాల ధారణ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఇందుశ్రీ, మాధురి, మేఘన, రజిత, వంశిక, కృతిక, ప్రణూష, సింధూజ, సుశాంత్ లకు ప్రధానోపాధ్యాయులు పద్యపుస్తకాలను బహూకరించారు. ఉపాధ్యాయులు ఇదే సమావేశ గదిలో అన్నీ సబ్జక్టుల టియల్ యం మేళను నిర్వహించి, విద్యార్థులతో ప్రదర్శింపజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వందన, మోహన్, అక్బర్ బాష, గాయత్రి, డాక్టర్ హజారె శ్రీనివాస్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎస్పీ లో చేరిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్

### చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షునిగా బాధ్యతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణానికి చెందిన దళిత నేత ముల్కల్ల రాజేంద్రప్రసాద్ సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)లో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసీ రవీందర్, జిల్లా అధ్యక్షుడు కట్ట పవన్ కుమార్ ఆదేశాలతో రాజేంద్ర ప్రసాద్ ను పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ ను పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షునిగా నియమిస్తూ, నియాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అందజేసిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహనీయులు కాన్షీరాం అడుగుజాడల్లో మాయావతి ప్రణాళికలో, పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో బహుజనుల కోసం పోరాటం చేస్తానని, నియోజకవర్గంలో పార్టీ జెండాను గడపగడపకు తీసుకువెళ్లి ,పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీ పోటీలో ఉంటుందని, నియోజకవర్గం లో బిఎస్పి జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

### జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని,తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో ప్రజావాణి కార్యక్రమంలో అందజేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రజావాణి కార్యక్రమానికి టౌన్ ప్లానింగ్ కు సంబంధించిన దరఖాస్తును జోనల్ కమిషనర్ స్వీకరించడం జరిగింది.



TIMES OF VARTHA (23-07-24)g_times of varha main (13-2).qxd 7/23/2024 6:09 AM Page 5





## ఎస్బిఐ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ) యాపల్ బ్రాంచ్ మేనేజర్ వాట్సాప్ నెంబర్ ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారని, మండల, పరిసర ప్రాంత ఎస్బిఐ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్బిఐ యాపల్ బ్రాంచ్ మేనేజర్ వాట్సాప్ నెంబర్ 9848666174 ను సైబర్ నేరగాళ్లు చే హ్యాక్ చేయబడి, కొన్ని వాట్సాప్ గ్రూప్ లలో ఎస్బిఐ రివార్డ్స్ పాయింట్స్ రీడం చేసుకోండి అంటూ మోసపూరిత మెసేజ్లు వెళ్తున్నాయన్నారు. ప్రజలు ఈ నెంబర్ నుండి వచ్చే ఎలాంటి మెసేజ్లకు స్పందించి, ఆర్థికంగా నష్టపోకూడదని సూచించారు. అదేవిధంగా రుణమాఫీ పేరిట సైబర్ నేరగాళ్లు రైతులు, లబ్ధిదారుల డబ్బులు కాజేసే అవకాశం ఎక్కువగా ఉందని, రైతులు, లబ్ధిదారులకు వాట్సాప్ లో ఇలాంటి లింకులు వచ్చిన, తెలియకుండా క్లిక్ చేసినట్లయితే వారి డేటా సైబర్ నేరగాళ్లు చేతిలోకి వెళుతుందని తెలిపారు. కావున బ్యాంకు ఖాతాదారులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## ఏకచక్రేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో హుండీ ఆదాయం10,9421 రూపాయలు వచ్చినట్లు ఆలయ నిర్వహణ అధికారి రవీందర్ తెలిపారు.సోమవారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల, జూనియర్ అసిస్టెంట్ రాములు, కన్యకా పరమేశ్వరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ బిజెపి మండల ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీ. సి లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తా అని కామారెడ్డి సభలో బి. సి డిక్లరేషన్ ద్వారా హామీ లు ఇచ్చరు అధికారం లో వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఇచ్చి న హామీలు అమలు చేయక పోవడం సిగ్గు చేటు బి. సి లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సోమవారం బిజెపి ఓ.బి.సి మోర్చా ఆధ్వర్యంలో బీర్కూర్ మండల తహసీల్దార్ కార్యాలయం నిరసన తెలిపి తాసిల్దార్లతా మెమో రాండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల.సాయి కిరణ్,మండల ప్రధాన కార్యదర్శిలు, బొంతలా శ్రీనివాస్, మాలేల్లా యోగేష్, సినీయర్ నాయకులు హన్మాన్లు, లింగ పురం.రవి, బీర్గో డాసాయి బాబా,వడ్ల బస్వరాజు,నవీన్,నగేష్, జగదీశ్, విజయ్, పాల్గొన్నారు.

## కార్మికుడు సామ్యూల్‌కు రావలసిన గ్రాడ్యువిటి లక్ష రూపాయలు ఇప్పించిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సికింద్రబాద్ లోని ఎస్డి రోడ్డు"ఆనంద్ వుడ్ క్రాఫ్ట్స్"అనే షాప్ లో సామ్యూల్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కంపెనీ లాస్ కావడంతో మానేయడం జరిగింది... సామ్యూల్ అనే కార్మికుడికి గ్రాడ్యువిటి లక్ష రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటా హుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి సామ్యూల్ కు రావలసిన గ్రాడ్యువిటి లక్ష రూపాయలు ఇప్పించారు.కార్మికుడు సామ్యూల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,కిరణ్, పాల్గొన్నారు....

# రోడ్డుపై గుంతలు..వాహనదారుల తంటలు



### ఆదమరిస్తే అంతే మరి.... తస్మాత్ జాగ్రత్త....

### పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ....





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇక్కడ కనబడుతున్న అలీసాగర్ ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్ట్ సైడ్ వాల్ వద్ద రోడ్డు గుంతలుగా మారడంతో ప్రమాదకరంగా మారింది.రోడ్డుపై కెనాల్ వద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి.ఇది బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై అలీసాగర్ ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వద్ద ఈప్రమాద గంటిక మనకు కనబడుతుంది.ప్రతీరోజు వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగించే ఈరహదారిపై ఇలా లిఫ్ట్ వద్ద ఇరుకు రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఉండడం ఇరిగేషన్,రోడ్ల భవనాల శాఖలతో పాటు జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.వాహనదారులు ఆదమరిస్తే ఆగుంతలో పడి ప్రమాదం చోటుచేసుకొంటున్నాయి.. అంతేకాకుండా నవీపేట్ మండంలోని ఫకీరాబాద్ వద్ద బాసర్ ప్రధాన రహదారిపై సైతం పెద్దపెద్ద గుంతలు పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పెద్దపెద్ద గుంతల్లో వర్షపు నీరు నిలిచి ద్విచక్రవాహన దారులకు గుంతలు కనబడక పోవడంతో ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. ఇటీవల పదులలోపు ద్విచక్ర వాహనదారులు, ఆటోరిక్షాలు ఆగుంతల్లో పడి ఆసుపత్రుల పాలయ్యారు. మరికొందరు స్వల్ప గాయాలతో బయట పడుతున్నారు. ఇకనైనా ప్రమాదాలు జరిగినంక చర్యలు తీసుకోనే బదులు జరగకముందే చర్యలు తీసుకోవాలని వాహన దారులు, ప్రజలు కోరుతున్నారు.

## అంగవంగా వైభవంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

### అమ్మవారికి బోనం సమర్పించిన.జోగిని వైష్ణవి, గంగుల అంజలి యాదవ్....



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిగా అయిన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.ఆషాడ మాసంలో అంగవంగా వైభవంగా నిర్వహించే బోనాల పండుగను మూడవ ఆదివారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన జోగిని వైష్ణవి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్.ఈ సందర్భంగా అంజలి యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాల వల్ల రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## వినాయక్ నగర్ వాసుల డ్రైనేజీ సమస్య ను పరిష్కరించి న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి....



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ డివిజన్ వినాయక్ నగర్ వాసులు గత కొన్ని రోజులుగా వర్షాకాలం వల్ల డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి బస్తీ, కాలనీలలోని వర్షాకాలంలో ఏర్పడే సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించడానికి కృషి చేస్తున్నాను, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. అనంతరం భైరవ స్వామి గుడి వద్ద నూతన డ్రైలైజ్ లైన్ పనులు ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమంలో జీహెచ్ ఏం సి ఏఇ మొహమ్మద్ రషీద్, వాటర్ వర్క్స్ సిబ్బంది తోపాటు స్థానికులు సురేందర్ యాదవ్ ఎన్వి రత్నం, మహేష్ మరియు స్థానికులు పాల్గొన్నారు..

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా



### భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 22.

2024 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి పల్లగొర్ల మోదీరాందేవ్ భువనగిరి,: విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు బోనగిరి బాయ్స్ %శ్రీ%కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా చేశారు ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది మెగా%ఊజా% 25వేల ఉద్యోగాలు ఇవ్వాలి గ్రూప్1,2,3, పోస్టుల %ఞూ%నుండి %ఱ+%కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున %వీ% ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ,నుచు మహేష్,నవీన్,సిద్ధు, ఆకాష్,సతీష్, రమేష్, శ్రీకాంత్ మనోజ్, ఓం ప్రకాష్,బింగి దీపక్, రమాదేవి, మానస, సుప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంటానికి ఆర్థికసాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1988-89 పదవతరగతి బ్యాచ్ కు చెందిన మిత్రుడు మోత్కూరి శివప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందారు.ఆ బ్యాచ్ కు చెందిన అతని స్నేహితులు అర్వపల్లిలోని మృతుని స్వగృహంలో మృతుని కుటుంబీకులను కలిసి పరామర్శించారు.అనంతరం మృతుని చిత్రపటం వద్ద కొద్దిసేపు మౌనం పాటించారు.మృతుడు శివప్రసాద్ సతీమణి మోత్కూరి ప్రణతికి రూ.27,100 ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ప్రణతికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యోగాచార్య, డా,,పగిళ్ళ సైదులు, ధర్మారపు వెంకన్న, దారం నాగరాజు, సోమయ్య,పెద్ది శ్రీనివాస్,దడిపెల్లి వెంకట్,మీలా శ్రీనివాస్,ఏలె వెంకటేశ్వర్లు,మోత్కూరి హరిబాబు,రామసాని వీరయ్య, కుంకుడుపాల రవీందర్,అర్చకులు మోత్కూరి రాజు శర్మ,వెంకన్న వర్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సారికి వెంకట్ రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు, హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సారికి వెంకట్ రావు జన్మదినం సందర్భంగా బాలాజీనగర్ మార్వెల్ అపార్ట్మెంట్స్ లో జన్మదిన వేడుకల్లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , వెంకటేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (23-07-24)g_times of varha main (13-2).qxd 7/23/2024 6:09 AM Page 6



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త .వలిగొండ జూలై 22.

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా ఈరోజు స్థానిక తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీ గంధ మల్ల ఆనంద్ గౌడ్ గారు ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ గారి ఆదేశాల మేరకు ఈరోజు వలిగొండ మండలం ఓబీసీ మౌర్చా అధ్యక్షులు వేలిమినేటి వెంకటేశం అధ్వర్యంలో ఈరోజు స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ మౌర్చ కార్యదర్శి కూరపాటి శ్రవణ్ కుమార్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాక ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ను ప్రకటించిన తర్వాత అబద్ధపు హామీలతో బిసి ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ , బీసీ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ,రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేతే విధంగా వ్యవహరిస్తుందని , సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల బీసీలను ఐక్యం చేసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక %వీ=ూ% కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ , అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ , సీనియర్ నాయకులు కనతాల అశోక్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,స్థానిక మాజీ ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి, ఓబీసీ మోర్చా మండల నాయకులు పాతకోట నరేష్, నాగెల్లి పాండు , ఎల్లంకి మురళి, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్, వట్టిపల్లి సంతోష్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేష్ ,కిసాన్ మోర్చా నాయకులు మంద నరసింహా, జిల్లా,మండల నాయకులు బొంగమట్ల మహేష్ ,దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామ చంద్రు,రావుల పద్మా రెడ్డి,ఆవుల శ్రీనివాస్,ఎర్రబోలు జంగయ్య,బుంగమట్ల పెద్ద మహేష్ ,కట్ట భిక్షం, పాల్గొన్నారు

## కిసాన్ నగర్ గ్రామ జూనియర్ కార్యదర్శిగా ఏం భూమారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త..మెండోరా

మెండోరా మండలం సోంపేట గ్రామ జూనియర్ కార్యదర్శిగా ఎం భూమారెడ్డి పనిచేసి కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామ జూనియర్ కార్యదర్శి గా బదిలీపై వెళ్ళినారు

## రైతు రుణమాఫీ ప్రక్రియను పరిశీలన

### బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని నాగార్జున గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబి బ్యాంకు లో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సిబ్బంది చూడాలని తేలిపారు. గ్రామీణ బ్యాంకు నందు కేసారం గ్రామంలో వచ్చిన మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలెక్టర్ మాట్లాడారు రుణమాఫీ రైతు ఖాతాలో ఎంత జమ అయిందో కలెక్టర్ పరిశీలించారు. ఖాతాలో 95,650 రూపాయలు రైతు రుణమాఫీ క్రింద జమ అయినవని రైతు కలెక్టర్కు తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఎడిబి బ్యాంకు ను కలెక్టర్ పరిశీలించారు. రైతు రుణమాఫీ వాల్య తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగులు 81,057, రుణమాఫీ కింద లోన్ తీసుకోనగా ప్రభుత్వం పూర్తిగా 81,057 రుణమాఫీ చేసిందని నాగులు కలెక్టర్కు వివరించారు. పిల్లలజగ్గు తండా గ్రామానికి చెందిన గుగులోతు సాజి క్రాప్ లోను ద్వారా 94, 148 రూపాయలు తీసుకొనగా రుణమాఫీ కింద ప్రభుత్వం 94,148 రూపాయలు జమ చేసిందని సంతోషంగా కలెక్టర్కు వివరించారు. బ్యాంకర్లు రైతులకు రుణమాఫీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతాలో జమైనది వివరంగా తెలపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట లీడు బ్యాంకు మేనేజర్ చింతల బాబుజి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి దినకర్, బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ - ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీ ఎంపిక

### జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్ నియామకం

### జిల్లా ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్ నియామకం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ-ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తూ, సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా సంఘం నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైతే, వాటిని పరిష్కరించే దిశలో, సంఘ నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకరబోయిన నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్, సహాయ కార్యదర్శిగా పల్లె దేవేందర్, కోశాధికారిగా చెలిమెల్ల గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మల్లేష్, గుగులోతు రమేష్, బూరుగు శ్రీకాంత్, గాదె కృష్ణ, మహమ్మద్ అదిల్ అన్వర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తూ, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట రమణ రావు, రాష్ట్ర అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. రాజేంద్రనాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో శేరిలింగంపల్లి లో అన్ని కులసంఘాల అభ్యున్నతకి కృషి చేస్తాం

### సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారు..జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ని కలిసి ప్రభుత్వం తరపున సంఘానికి భవన నిర్మాణానికి స్థలం కొరకు వినతిపత్రాన్ని అందించారు..ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భూమి ఎక్కడైనా ఉంటే పరిశీలించి ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని వివరించారు.పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్, విదేశాల్లో చదువుకు 20 లక్షల రూపాయలను అందిస్తోందని గుర్తుచేశారు..సమాజం కోసం, సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారని కొనియాడారు. అనంతరం సంఘం నాయకులు జగదీశ్వర్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్త,బచ్చు రాజు,వెంకటేష్ గుప్త,సందీప్,విష్ణు,ప్రభాకర్,వజ్ర లింగ గుప్త, పరమేష్ గుప్త, సత్యనారాయణ గుప్త , శ్రీనివాస్ గుప్త, ప్రవీణ్ గుప్త, అశోక్ గుప్త,శ్రీధర్ బాబు గుప్త తదితరులు పాల్గొన్నారు..

## లెజెండరీ అవార్డు-2024లకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్, వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమాజంలో ప్రతి రంగంలో నిత్యం అనేకమంది నిస్వార్థమైన సేవలు అందిస్తూ ఉంటారని, అలాంటి వారిని గుర్తించి, ఘనంగా సత్కరించుకోవాడనే అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ప్రధాన లక్ష్యమని అందులో భాగంగా నిర్వహించు అల్లూరి సీతారామరాజు లెజెండరీ అవార్డు-2024లకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ ఫౌండర్, అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో పలు రంగాలలో సేవలందిస్తున్న వారిలో 20 మంది ప్రముఖుల పేర్లతో 400 మందికి విశిష్ట వ్యక్తులను గుర్తించి, సత్కరించుకోవడమే సొసైటీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. దేశ స్వాతంత్ర్య సమరంలో అమరుడైన అల్లూరి సీతారామరాజు జ్ఞాపకార్థం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అభిలాష హెల్పింగ్ ల్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆగస్టు 10న అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవార్డులకు సోషల్ సర్వీస్, కార్పొరేటర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, రాజకీయ నాయకులు, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులు, ఫైటర్లు, బాక్సర్లు, ఎన్జీఓలు, పారిశ్రామికవేత్తలు, నాయకులు, సంఘసంస్కర్తలు, నాటక రంగం, రచయితలు, ఫోటోగ్రఫీ, మేకప్ మ్యాన్, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, గ్రాఫిక్ డిజైనర్లు, సినీ ఫైటర్స్, ఎడిటర్లు, జానపద కళాకారులు, డాక్టర్లు, వైద్య, విద్య, న్యాయవాద, సాంస్కృతిక, నాటిక, సినీ నటులు, అర్చకులు, డబ్బింగ్ ఆర్టిస్టులు, మిమిక్రీ ఆర్టిస్టులు, ఫ్యాషన్ డిజైనర్లు, సంగీత, నృత్య, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో సేవలందిస్తున్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను జూలై 25 లోపు అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 6302908528, 9705313061 లకు సంప్రదించాలని సూచించారు.

## వాహనాల తనిఖీలలో పిడియస్ బియ్యం పట్టివేత

### 48 బస్తాల బియ్యం ఒక బస్తాకు 50 కేజీలు మొత్తం 24 క్వింటాలు సీజ్

### తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి మండల కేంద్రంలోని వశిష్ట స్కూల్ వద్ద తిరుమలగిరి ఎస్సై వారి సిబ్బందితో ఈరోజు సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహనము వ్యక్తి పోలీస్ వారిని చూసి అక్కడ ఆపేసి ఇద్దరు వాహనం దిగి పారిపోగా ఇట్టి టాటా ఏసీ వాహనం ని పరిశీలించి తనిఖీ చేయగా టాటా ఏసీ వాహనంలో ఒక్కొక్క బస్తాలో 50 కేజీల చొప్పున 48 పిడిఎస్ బియ్యం బస్తాలు కలవు మొత్తం 24 క్వింటాల బియ్యం ఇట్టి టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## వరద కాలువ ఆక్రమణ తో నీట మునిగిన పొలాలు.

టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం జూలై 22.





నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఊరకుంటకు వరద నీళ్లు వెళ్లే వరద కాలువ ఆక్రమణకు గురవడంతో రోడ్డుకు ప్రక్కన ఉన్న రైతుల పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో మాచిరెడ్డిపల్లె నుండి వర్ధమానుకోట కి వెళ్లే రోడ్డు ప్రక్కన తాడోజు శ్రీకాంత్ రాజ్ కొనుగోలు చేసిన భూమిలో నుండి ఎన్నో ఏళ్లుగా ఊరకుంటలోకి వరద నీళ్లు వెళ్లడానికి ఉన్న కాలువను ఆక్రమించుకొని మట్టి పోసి పూడ్చి వేయడంతో కుంటలోకి వెళ్ళవలసిన వరద నీరు రోడ్డు వెంట ఉన్న రైతుల నిలిచి మరో కుంటాను తలపిస్తూ ఉన్నాయని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. పంట పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో సాగుకు అనుకూలించక రైతులు ఆందోళన చెందుతున్నారు. జీవనాధారం పొందడానికి ఉన్న ఒకే ఒక్క పొలం నీటిలో మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచక బిక్కు బిక్కుమంటు కూర్చున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నాలుగు రోజులు గడిచినప్పటికీ అధికారులు పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని ఊరకుంటలోకి మళ్లించకపోతే భారత రైతులందరూ ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపి రైతుల్ని ఆదుకోవాలని వారు కోరారు. వరద నీరుతో పొలాలు మునిగిన రైతులు ఈదుల అంబేద్కర్ ఈదుల శ్రీనివాసులు బుషిపాక చిన్న సోమయ్య బుషిపాక ఎల్లయ్య ఈదుల వెంకటేశ్వర్లు ఈదుల మనమ్మ తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా దాశరధి శతజయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరథి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్ ,డోర్నకల్ శాసన సభ్యులు రామ చంద్రు నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ టిడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రావుల రాంరెడ్డి, ఉత్సవాల మండల కమిటీ అధ్యక్షులు, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్, కవులు ,మేధావులు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 జూలై 22న దాశరథి వెంకటాచార్యులు-వెంకటమ్మ దంపతులకు కృష్ణమాచార్యులు జన్మించాడు. తన బాల్యం ఉర్దూలో మెట్రిక్యులేషన్, బోపాల్ విశ్వవిదాలయంలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లిష్ సాహిత్యంలో బీఏ పూర్తి చేశారని సంస్కృతం, ఆగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు, కవి, రచయిత. చిన్నతనం నుంచే పద్యాలు అల్లడంలో దిట్ట. పలు సినిమాలకు గేయ రచయితగా, ఉపాధ్యాయుడిగా, పంచాయతీ ఇన్స్పెక్టర్, ఆకాశవాణి ప్రయోక్తగా పని చేశారు. సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయనకు కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాశారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు రకరకాల హింసలనభిస్తున్న తెలంగాణను చూసి చలించిపోయాడని. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడని అన్నారు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వ హయాంలో జైలు శిక్ష అనుభవించాడు. దాశరథి రచించిన 'ఆ చల్లని సముద్ర గర్భం.. దాచిన బడబానలమెంతో.. ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో..రచనలు ఇప్పటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయంటే అది దాశరథి ముద్ర అని చెప్పాలి. 'రైతుదే తెలంగాణము రైతుదే.. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడని వివరించారు.'దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, జగత్తంతా నగరాలు కొడుతున్నది, దిగిపోవోయ్,తెగిపోవోయ్'అంటూ నిజాం పాలకులకు సింహస్వప్నంలా మారి కంటిమీది కునుకులేకుండా చేసి తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా దాశరథికి అప్పటి ప్రభుత్వం తగిన గుర్తింపు నిచ్చిందని అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరథి గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్నదని దాని స్థానంలో కొత్తగా రాష్ట్రపతి గ్రంథాలని నిర్మించాలని చిన్న గూడూరుకు దాశరథి గూడూరుగా మార్చాలని కోరారు.జిల్లా కేంద్రంలో శతజయంతి ఉత్సవాలు మానుకోట మట్టిబిడ్డ, మహాకవి దాశరథి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు మహబూబాబాద్ పట్టణంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ ఉత్సవాలు నిర్వహించనుండగా, కవులు, కళాకారులు, రచయితలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు చిన్నగూడూరు నుంచి మహబూబాబాద్ వరకు ర్యాలీ వెళ్ళారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్ ,డోర్నకల్ శాసన సభ్యులు రామ చంద్రు నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ టిడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్, మరియు కవులు ,మేధావులు నాయకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరథి రచనలను, కవితలను కొనియాడారు. జిల్లా కేంద్రంలో దాశరథి స్మృతి వనాన్ని, ఆడిటోరియాన్ని మరియు దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పరువులు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, మరియు వివిధ పార్టీల నాయకులు దాశరథి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-07-2024


## గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ హర్షణీయం

**మోకు దెబ్బ సూర్యాపేట జిల్లా కన్వీనర్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

కల్లుగీత వృత్తిలో భాగంగా గీత కార్మికులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీమోకులు అందించడం హర్షనీయం అని మోకు దెబ్బ సూర్యాపేట జిల్లా కన్వీనర్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.సోమవారం జాజిరెడ్డిగూడెంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా గత బిఆర్ఎస్ పాలనలో 500 మంది గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి గాయపడడం చనిపోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని గీత వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఈత చెట్లు ఎక్కే గీత కార్మికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా గౌడ సంఘాలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగింది. గౌడ సంఘాల విజ్ఞప్తిని స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచంపై పరీక్షలు నిర్వహించి యాదాద్రిలో చెట్టు ఎక్కి ప్రయోగం చేయించడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ లష్కర్ గూడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తాటి చెట్లు ఎక్కె గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు సేఫ్టీ మోకులు వందమందికి సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. గత ప్రభుత్వ పాలనలో పెండింగ్‌లో ఉన్న ఏడు కోట్ల 90 లక్షల ఎక్స్‌గ్రేషియా నిధులను గీత కార్మికులకు సంక్షేమం కోసం నిధులు విడుదల చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. గీత కార్మికుల ప్రమాదాలను నివారించేందుకు సేఫ్టీమోకులు పంపిణీతో పాటు ఎక్స్‌గ్రేషియా సొమ్ము ను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్, బీసీ తాటి కార్పొరేషన్ అధికారులకు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు వెంటనే పెన్షన్ ప్రవేశపెట్టాలని రేవంత్ రెడ్డిని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల లక్ష్మణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వి రాములు గౌడ్, జిల్లా కోశాధికారి రామచంద్రుగౌడ్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గనగాని గురువయ్య గౌడ్, జాజిరెడ్డిగూడెం మోకు దెబ్బ మండల అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్,గౌడ కార్మికులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ చైర్మన్‌ను నిలదీసిన బిఆర్ఎస్ కౌన్సిలర్

**హొరెత్తిన భువనగిరి మున్సిపల్ అత్యవసర సమావేశం**

**చైర్మన్ పోడియం వద్ద బిఆర్ఎస్ కౌన్సిలర్ల బైఠాయింపు**

**పార్టీలకతీతంగా జనరల్ ఫండ్‌ను అన్ని వార్డులో కేటాయించాలంటూ వాగ్ వివాదం**

**అభివృద్ధి మా హయంలో జరిగిందన్న బిఆర్ఎస్**

**లేదు లేదు మేము 10 సంవత్సరాలు పరిపాలిస్తే అభివృద్ధి పరుస్తాం అన్న కాంగ్రెస్**

**ఎట్టకేలకు నీవు కొట్టినట్లు చెయ్..**

**నేను ఏడ్చినట్లు చేస్తానన్న చందాన 35 ఎజెండా అంశాలను తీర్మానించుకున్న చైర్మన్**



టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను అసమ్మతి తీర్మానాన్ని నెగ్గించుకొన్న అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని,బిజెపి పార్టీ వైస్ చైర్మన్ పదవిని కైవసం చేసుకున్న అనంతరం సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షత నిర్వహించబడింది.వివిధ రకాల టాక్స్ ల రూపంలో పట్టణ ప్రజల నుండి వసూలు చేస్తున్న జనరల్ ఫండ్ ను అన్ని వార్డుల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా జనరల్ ఫండ్ ను కేటాయించాలి తప్ప అధికార పార్టీ కౌన్సిలర్ లకు ఒక విధంగా ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ లకు మరో విధంగా నిధులు కేటాయించడం ఎంతవరకు సమంజసం అంటూ భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుతో టిఆర్ఎస్ కౌన్సిలర్లు వాగ్వివాదం దిగారు. కౌన్సిల్ చైర్మన్ పోడియం క్రింది భాగంలో కూర్చుని నిరసన తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కల్పించుకుని టిఆర్ఎస్ కౌన్సిలర్లకు సర్దిచెప్పి వారి వారి స్థానాలలో కూర్చొని సముదాయించారు. అనంతరం టిఆర్ఎస్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఆం బోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా ప్రభుత్వ హాయంలో భువనగిరి పట్టణానికి ఎంతగానో అభివృద్ధి పరిచామని చెబుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10 సంవత్సరాలు కొనసాగుతుందని అప్పుడు తాము అభివృద్ధిపరిచి చూపిస్తామని 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ సవాల్ విసిరారు. అర్బన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం 25 లక్షలు, అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పళ్ళ శేఖర్ రెడ్డి హాయంలో మంజూరు చేయించిన నిధుల పనుల శంకుస్థాపనలు కూడా అప్పట్లో జరిగాయని, కానీ మరోమారు ప్రస్తుతం ఎమ్మెల్యే తో కొబ్బరికాయలు కొట్టించ్చారని బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించగా, ఆ నిధుల మంజూరు కోసం తాము మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చుట్టూ తిరిగి మంజూరు చేరించామని 26వ కౌన్సిలర్ ఈరపాక నరసింహ టిఆర్ఎస్ కౌన్సిలర్లతో వాగ్వాదానికి దిగారు. ఇది ఎలా ఉండగా ఐదు దశాబ్దాలుగా ఆర్ బి నగర్ రోడ్డు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా మున్సిపల్ అత్యవసర సమావేశంలో పొందుపరిచిన ఎజెండా రెండు ద్వారా భూసేకరణ చట్టం ననుసరించి సదరు గట్టు అనసూ యకు చెల్లించాల్సిన కంపన్ జేషన్ విషయంలో భువనగిరి ఆర్ డి ఓ కు ప్రతిపాదనలు పంపుతూ నోటిఫికేషన్ జారీ చేయాలని కోరేందుకు మున్సిపల్ అత్యవసర సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అంతేగాక భువనగిరి మున్సిపల్ చైర్మన్ భావించిన విధంగానే, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య సమావేశం మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చ జరిగినప్పటికీ ఏ ఎజెండా అంశాలన్ని ఏ ఒక్క ఎజెండా అంశం కౌన్సిల్ తిరస్కరించకుండా, 35 ఎజెండా అంశాలను ఎట్టకేలకు ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం చూస్తుంటే మేము కొట్టినట్లు చేస్తాం.ప్రతిపక్ష కౌన్సిలర్లు ఏడ్చినట్టు వాగ్వివాదానికి దిగినట్లు చేసి చర్చ పెట్టుకుందాం, ప్రతి ఎజెండా అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించుకుదాం అన్న చందాన అత్యవసవ సర్వసభ్య సమావేశాన్ని నవ్వుకుంటూ కోటి 50 లక్షల పరిపాలన ఆమోదించుకొని ముగించుకోవడం విశేషం.



# పోలీసుల విధి నిర్వహణ జాబుదారితనం, పారదర్శకంగా ఉండాలి



**నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి:**

**నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు కొనసాగాలి**

**సివిల్ వివాదాలజోలికి పోకుండా పోలీసులు దూరంగా ఉండాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలి**

**రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు తమ తమ విధుల నిర్వహణలో జవాబుదారీతనంతో కూడుకున్న పారదర్శకత, నిజాయితీతో, చట్టాల పరిధిలో విధులను నిర్వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పోలీస్ అధికారులతో కోరారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని కోరారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటమే గాక సీసీటీవీ కెమెరాలను సహాయంతో నేరస్తులను గుర్తించాలని అధికారులకు కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలను నిర్వహించాలని ఆదేశించారు, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ముఖ్యంగా సివిల్ వివాదాలలో పోలీసులు తల దూర్చరాదు.తమ విధి నిర్వహణలో పోలీస్ అధికారులు పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో తమ విధులను నిర్వహించడమే గాక, చట్టపరిధిలోనే పనిచేయాలని కోరారు. నేరం జరిగిన తదనంతరం పోలీస్ అధికారులు చేసే దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరపాలని కోరారు. గరిష్ట శిక్షాపడేల కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.పోలీస్ అధికారులుఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రమాద విశ్లేషణ మరియు నివారణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, అంతేగాక కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలనికోరారు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలను విరివిరిగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా లికల్తీ విత్తనాల సరఫరాదారులు గుర్తించి అరికట్టాలని, అటువంటి దుకాణాలను గుర్తించి దాడులు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు, సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు. ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎల్ బి నగర్ డి సి పి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరద కాలువ ఆక్రమణతో నీట మునిగిన పొలాలు

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఊరకుంటకు వరద నీళ్లు వెళ్లే వరద కాలువ ఆక్రమణకు గురవడంతో రోడ్డుకు ప్రక్కన ఉన్న రైతుల పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో మాచిరెడ్డిపల్లె నుండి వర్ధమానుకోట కి వెళ్లే రోడ్డు ప్రక్కన తాడోజు శ్రీకాంత్ రాజ్ కొనుగోలు చేసిన భూమిలో నుండి ఎన్నో ఏళ్లుగా ఊరకుంటలోకి వరద నీళ్లు వెళ్లడానికి ఉన్న కాలువను ఆక్రమించుకొని మట్టి పోసి పూడ్చి వేయడంతో కుంటలోకి వెళ్ళవలసిన వరద నీరు రోడ్డు వెంట ఉన్న రైతుల నిలిచి మరో కుంటాను తలపిస్తూ ఉన్నాయని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. పంట పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో సాగుకు అనుకూలించక రైతులు ఆందోళన చెందుతున్నారు. జీవనాధారం పొందడానికి ఉన్న ఒకే ఒక్క పొలం నీటిలో మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచక బిక్కు బిక్కుమంటు కూర్చున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నాలుగు రోజులు గడిచినప్పటికీ అధికారులు పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని ఊరకుంటలోకి మళ్లించకపోతే భారత రైతులందరూ ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపి రైతుల్ని ఆదుకోవాలని వారు కోరారు. వరద నీరుతో పొలాలు మునిగిన రైతులు ఈదుల అంబేద్కర్ ఈదుల శ్రీనివాసులు బుషిపాక చిన్న సోమయ్య బుషిపాక ఎల్లయ్య ఈదుల వెంకటేశ్వర్లు ఈదుల మనమ్మ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం(3)లో సోమవారం అడుప రాజు, కమలాకర్ ఆద్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రముఖుల ఆద్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు పెద్దగోని కవిరాజు, సట్ల అనిల్, టీచర్ బెతి మాధవి, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకు ఆంక్షలులేని రుణమాఫీ చేయాలి

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మైస ఉపేందర్**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:




హన్మకొండ జిల్లా కేంద్రంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅధితిగా ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మైస ఉపేందర్ పాల్గొని, మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతుల రుణమాఫీని ఎలాంటి ఆంక్షలు లేకుండా చిన్న, సన్నకారు రైతులందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి రైతే ఎన్నుముక, రైతే రాజు, అనే నానుడి ప్రభుత్వ నినాదాన్ని నిజం చేయాలంటే, రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రినీ కోరారు. పావు ఎకరం, అర ఎకరం, ఎకరం, రెండు ఏకరాల కంటే తక్కువ ఉండే యస్.సి., యస్.టీ., బి.సి, మైనార్టీ రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.హెచ్. పి.యస్. నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద్, అశోక్, యూత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల మైపాల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆన్లైన్ మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



రుణమాఫీ విషయంలో ఆన్లైన్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కోరారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనీ డిసిసిబి భవన్ లో రైతు రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని, మాట్లాడుతూ...దేశ చరిత్రలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ విషయంలో రాష్ట్ర సహకార బ్యాంకులన్ని నిబంధనల మేరకు పని చేస్తాయని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ నగదును రైతులకు అందజేయనున్నట్లు రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ రవీందర్ రావు స్పష్టం చేశారు.

## పద్మశ్రీ గ్రహీతలకు రూ.25 వేల పింఛన్.. ప్రభుత్వం జీవో జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కనుమరుగు అవుతున్న కళలను గుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్పకు ప్రతీ నెల రూ. 25 వేల ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేశామని పేర్కొన్నారు. పద్మ విభూషన్, పద్మశ్రీ పురస్కార విజేతలకు సన్మాన కార్యక్రమంలో పద్మశ్రీ గ్రహీతలకు రూ. 25 వేల పింఛన్ ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు. భాష, సాంస్కృతిక శాఖ ద్వారా వీరికి పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖతాల్లో జమ చేస్తామని జూపల్లి వివరించారు.

## ఓటుకు నోటు కేసు.. విచారణ వాయిదా



**హైదరాబాద్:** తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు కేసు' విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు ట్రయల్ ను హైదరాబాద్ నుంచి మధ్యప్రదేశ్ లోని భోపాల్ కు మార్చాలంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై సోమవారం జస్టిస్ బిఆర్. గవాయ్, జస్టిస్ కెవి. విశ్వనాథ్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఓటుకు నోటు కేసు ట్రయల్ ను భోపాల్ కు మార్చాల్సిన అవసరం ఏముందని జగదీశ్ రెడ్డి లాయర్లను బెంచ్ ప్రశ్నించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సిఎం అయితే కోర్టులు ఎలా ప్రభావితం అవుతాయని అడిగింది. దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులపై కేసులు నమోదైతే వాటిని పొరుగుదేశం పాకిస్థాన్ కు మార్చాలా? అంటూ సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి జగదీశ్ రెడ్డి లాయర్లు బదులిస్తూ%% ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం వల్ల ప్రాసిక్యూట్ చేసే ఏజెన్సీలు తమ అభిప్రాయం, వాదన మార్చుకునే అవకాశం ఉందని వివరించారు. కేసులో కీలకమైన ఆధారాలను తారుమారు చేయవచ్చని, సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ కు రిజాయిండర్ వేసేందుకు తమకు సమయం కావాలని జగదీశ్ రెడ్డి లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సుప్రీం ధర్మాసనం.. 'ఓటుకు నోటు కేసు' విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది.

## మృతురాలికి అన్యాయం జరిగిందని బంధువుల ఆందోళన రాస్తారోకో

**చట్టాన్ని అతిక్రమించితే కఠిన చర్యలు**

**మామునూర్ ఎసిపి తిరుపతి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:




వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఉట్టికాడి తండాలో తార అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో తమకు అన్యాయం జరిగిందని, మృతురాలి బంధువులు మండల కేంద్రంలో ఆందోళనకు దిగారు. తార మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, ఇవేమీ పట్టించుకోకుండా పోలీసులు ఏకపక్షంగా దర్యాప్తు చేపట్టారని వారు ఆరోపించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తార మృతిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కాగా మృతురాలి బంధువులు పోలీసులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మామునూరు ఏసిపి తిరుపతి తెలిపారు. మృతురాలి మృతిపై నిష్పక్షపాత దర్యాప్తు జరుగుతోందని, మృతురాలి సోదరుడు భాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపి తెలిపారు. తార మృతి విషయంలో ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తునకు సహకరించాలని ఎసిపి తిరుపతి విజ్ఞప్తి చేశారు.

**చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు- ఎసిపి తిరుపతి**

బోటికాడి తండాలో తార అనే మహిళ ఆత్మహత్య చేసుకున్నారన్న సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్నాము. ప్రాథమిక విచారణలో ఆత్మహత్య చేసుకున్నట్టు మొదట తెలిపారు. తరువాత హత్య చేశారని అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి సోదరుడు బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇరుపక్షాల పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకుంటామని కోరారు. ఇలోపే మృతురాలి బంధువులు మండల కేంద్రంలోనీ చౌరస్తాలో ధర్నా చేయడం, కారంపొడి ప్యాకెట్లతో పోలీసులపై దాడి చేద్దాం అనుకుని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. చట్టాన్ని అతిక్రమించిన ఎంతటి వారైనా, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొందరు కావాలని పోలీసులపై దుష్ప్రచారం చేస్తున్నారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి మండల కేంద్రంలోనీ చౌరస్తాలో ధర్నా చేసిన ఏడుగురిపై కేసు నమోదు చేశామని ఎసిపి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎస్సై గూగులోత్ వెంకన్న మాట్లాడుతూ.... మండల పరిధిలో ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని, చట్టాన్ని గౌరవించాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలను, ప్రజా రవాణాను స్తంబింప చేసి, ధర్నా చేసినందుకు ఏడుగురిపై కేసు నమోద చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి తిరుపతి, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఏనుమాముల సీఐ పులి రమేష్, గీసుకొండ సీఐ బాబులాల్, సగెం ఎస్ఐ నరేష్, నెక్కొండ ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఎల్‌పి భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్షం మంగళవారం సమావేశం కానుంది. శాసనసభ వాయిదా పడిన అనంతరం మంగళవారం మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఎల్‌పి భేటీ జరగనుంది. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణపై ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు గులాబీ పార్టీ సిద్ధమైంది. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, జాబ్ కేలండర్ విడుదల కోరుతూ ఉద్యమించిన ఉద్యోగార్థులపై ప్రభుత్వ దమనకాండ, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యం, రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, ఆరు గ్యారంటీల అమలు, శాసనసభలో చట్టబద్ధత అంశాలను ప్రస్తావించాలని భావిస్తోంది. రైతు రుణమాఫీ అమల్లో ఆంక్షలు, నష్టపోతున్న రైతాంగం, పంటలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లింపుపై ప్రభుత్వ వైఫల్యం, రైతు భరోసా చెల్లింపులో జాప్యం వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చ జరగాలని కోరనుంది. గ్రామాలు, పట్టణాలకు నిధుల విడుదలలో అలసత్వం, పారిశుధ్య నిర్వహణ సరిగా లేక కుంటుపడుతున్న ప్రజారోగ్యం, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో జాప్యం ఫలితంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితరాలను ప్రస్తావించాలన్న ఆలోచనలో బిఆర్ఎస్ ఉంది. మంగళవారం బిఆర్ఎస్ ఎల్‌పి సమావేశంలో ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిల సూచనలకు అనుగుణంగా మరి కొన్ని ఇతర అంశాలను కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. కాగా, ఈ నెల 23 నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు, 24 నుంచి శాసనమండలి సమావేశాలు జరగనున్న విషయం విదితమే. మంగళవారం ఉదయం 11 గంటలకు శాసనసభలో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు. అనంతరం సభ వాయిదా పడనుంది. బిఎసి మీటింగ్‌లో అసెంబ్లీ నిర్వహణ తేదీలను ఖరారు చేయనున్నారు. ఇక 25న అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ జరగనుంది.

## మూసీ పరిరక్షణకు రూ.10వేల కోట్లు కావాలి

(మొదటి పేజీ తరువాయి)..



ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని మంత్రి పాటిల్‌ను కోరారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**రూ.16,100 కోట్లు అవసరం**

జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇండ్లకు నల్లా నీరందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇండ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇండ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి తెలిపారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కోరారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

**రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరాలో**

తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దష్టికి సీఎం తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

**పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి**

ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని సీఎం సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని ఆయన కేంద్ర మంత్రికి తెలిపారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువల్ల బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని సీఎం కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని సీఎం కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066